విద్యార్థిని చితకబాదిన టీచర్

- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

వేములవాడ, ఆగస్టు 12: పట్టణం లోని వివేకానంద ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి సుంకెపాక స్వాతిక్‌పై గణిత ఉపాధ్యాయుడు నేరేడు ఆంజనేయులు చేయిచేసుకున్నట్లు తెలిసింది. ఈ ఘటనలో సదరు విద్యార్థికి మెడ చుట్టూ తీవ్ర గాయాలు కావడంతో పాటు వీపులో పిడిగుద్దులు గుద్దిన ఆన వాళ్లు ఉండడంతో విద్యార్థి కుటుంబస భ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాబును ఎందుకు కొట్టారని పాఠశాల యాజమా న్యంతోపాటు సదరు ఉపాధ్యాయుడిని అడిగితే నిర్లక్ష్యపు సమాధానం చెబుతు న్నారన్నారు. శనివారం జరిగిన ఈ ఘట నపై విద్యార్థి మేనమామ మిర్యాల సం తోష్ సోమవారం వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై డీఈవో రమేశ్‌కుమార్‌ను వివ రణ కోరగా, ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, పాఠశాల యాజమాన్యంతో పాటు సదరు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మానాలను కమ్మర్‌పల్లి మండలంలో కొనసాగించాలి

రుద్రంగి (చందుర్తి), ఆగస్టు12: తమ గ్రామాలను నిజామాబాద్ జిల్లా కమర్ పల్లి మండలంలోనే కొనసాగించాలని ఉ మ్మడి మానాల ప్రజలు తీర్మానించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాల యంలో ప్రత్యేక సమావేశమై, మాట్లా డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మాకొద్దు.. గతంలో మాదిరిగా నిజామాబాద్ జిల్లా లోనే తమ గ్రామాలను కొనసాగించాల న్నారు. మానాలను రుద్రంగి మండలం నుంచి తొలగించి కమ్మర్‌పల్లి కలుపాల న్నారు. కమ్మర్‌పల్లి మండలంలో ఉన్న ప్పుడు ఎలాంటి ఇబ్బందుల్లేవని, రుద్రం గిలో కలిపినప్పటి నుంచి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని ఆవేదన చెం దారు. సమస్యల పరిష్కారం కోసం ఎని మిది తండాలతో కలిపి మానాల గ్రామా న్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయా లని కోరారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర కో ఆపరే టివ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి తమ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రం చూపాలని కోరారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ముస్తాబాద్, ఆగస్టు 12: నేర ప్రవృ త్తిని వీడి సమాజంలో మంచిగా బతకం డి..అంటూ గతంలో నేరాలకు పాల్పడిన రౌడీషీటర్లకు ఎస్ఐ చిందం గణేశ్ సోమ వారం ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, రౌడీ షీట ర్లు సత్ప్రవర్తనతో ఉండాలన్నారు. భూ తగాదాల్లో తలదూర్చినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
సంపాదించుకోవచ్చు
★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-311344
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ముస్తాబాద్: ఆనందరావును పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముస్తాబాద్: ముక్క మల్లయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల రూరల్: వెంకటరమణారెడ్డికి బర్త్‌డే విషెస్ చెబుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆగయ్య

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- బాధిత కుటుంబాలకు పరామర్శ

తన కూతురు వైద్యానికి సాయం చేయాలని కేటీఆర్‌ను వేడుకుంటున్న బాధిత కుటుంబ సభ్యులు

ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముస్తాబాద్, ఆగస్టు 12: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటానని బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భరోసాని చ్చారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆ ర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను రామన్న సోమవారం పరామర్శిం చారు. మండల కేంద్రానికి చెందిన మాధవ నేని ఆనందరావు తండ్రి వెంగలరావు, ము స్తాబాద్ మాజీ సర్పంచ్ గుండెల్లి రాములు తల్లి లక్ష్మి, సీనియర్ నాయకుడు ముక్క మల్లయ్య కుమారుడు కృష్ణ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఓదా ర్చారు. అన్నివిధాలుగా అండగా ఉంటానని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనం తరం అనారోగ్యంతో మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న గోపాల్‌పల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నరేశ్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

గృహప్రవేశానికి రావాలని ఆహ్వానం

ముస్తాబాద్ పీపుల్స్ దవాఖాన అధినేత డాక్టర్ చింతోజు శంకర్ హైదరాబాద్‌లో నిర్మించిన నూతన గృహప్రవేశం ఈ నెల 18న జరుగనుండగా, ఈ వేడుకకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వానపత్రిక అందించి శాలువాతో సత్కరిం చారు. ఇక్కడ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేం దర్‌రావు, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సీని యర్ నాయకులు సర్వర్‌పాషా, కొమ్ము బాల య్య, విజయరామారావు, భరత్, మల్లేశ్‌యా దవ్, కట్ట బాపురావు, సంతోష్‌రావు, నల్ల నర్సయ్య, విజయరామారావు పాల్గొన్నారు.

బొప్పాపూర్‌లో పాఠశాల సందర్శన

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 12: బొప్పాపూర్‌లో అనిరుధ్ కుటుంబాన్ని పరామర్శించిన అనం తరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంద ర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపా ధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల పరిస రాలను పొదలు, చెత్తాచెదారం లేకుండా శు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనం తరం మధ్యాహ్న భోజనం వివరాల గురించి చిన్నారులను అడిగి తెలుసుకున్నారు.

కేటీఆర్ అంటే 'కష్టాలు తీర్చే రామన్న'

పాఠశాల సందర్శన సందర్భంగా అక్కడికి పలువురు అభిమానులు కేటీఆర్‌ను కలిసేం దుకు వచ్చారు. ఈ క్రమంలో గ్రామానికి చెం దిన వేద పండితుడు శ్రీనివాస్ రామన్నను కలిశారు. కేటీఆర్ అంటే కష్టాలు తీర్చే రామ న్న అంటూ తన అభిమానాన్ని చాటుకున్నా రు. అనంతరం ఆయన రామన్నతో కాసేపు ఆప్యాయంగా మాట్లాడారు.

హ్యాపీ బర్త్‌డే వెంకటరమణారెడ్డి

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 12: తంగళ్లపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమ ణారెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్‌ను వెంకటరమణారెడ్డి మర్యాద పూ ర్వకంగా కలువగా, రామన్న స్వీట్ తినిపించి, బర్త్ డే విషెష్ చెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు పడిగెల రాజు, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, కందు కూరి రామాగౌడ్, తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్యం అందిస్తా

- క్యాన్సర్ బాధితురాలి కుటుంబానికి రామన్న భరోసా

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 12: క్యాన్సర్‌తో బాధపడుతున్న తన కూతురును కాపా డాలని ఓ తల్లి వేడుకోగా, మెరుగైన వైద్యం చేయిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భరో సానిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. బొప్పా పూర్‌కు చెందిన అంకమల్ల రేఖకు వీర్న పల్లి మండలం రంగంపేటకు చెందిన అంకమల్ల సుదర్శన్‌తో వివాహం కాగా, వీరికి కూతురు అశ్విత(5) ఉన్నది. కూ తురు పుట్టిన కొద్ది రోజులకే సుదర్శన్ చనిపోవడంతో రేఖ అనారోగ్యం బారిన పడింది. ప్రస్తుతం బొప్పాపూర్‌లో ఉండ గా, చెకప్ కోసం దవాఖానకు వెళ్తే గొం తు క్యాన్సర్‌గా తేలింది. ఇందుకోసం ₹20లక్షలు అవుతుందని వైద్యులు తెలు పగా, దాతల సాయం రేఖ తల్లి నర్సవ్వ వేడుకుంటున్నది. ఈ క్రమంలో అనిరు ధ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నర్సవ్వ కలిసింది. తన కూ తురు వైద్యానికి సాయం చేయాలని వేడుకోగా, వైద్యులతో మాట్లాడి మంచి ట్రీట్‌మెంట్ అందేలా చూస్తానని కేటీఆర్ భరోసానిచ్చారు. సాయం చేయాలనుకు నే వారు ఈ నంబర్లకు (9908038099, 9701396062) గూగుల్‌పే, ఫోన్ పే చేయాలని నర్సవ్వ వేడుకుంటున్నది.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

- నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు

గాంధీ చౌక్, ఆగస్టు 12: న్యాయస్థాన ఉత్తర్వుల్లో పోలీసుల జోక్యాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ, కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్లను పట్టించుకోకుండా కక్షదా రులపైనే పోలీసులు కేసులు పెడుతున్నార న్నారు. 12రోజులుగా న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించినప్పటికీ పోలీ సుల అధికారుల వైఖరిలో మార్పులేద న్నారు. సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకునే వరకు కోర్టు విధులు బహిష్క రించి మంగళవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. ఇక్కడ వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షు డు సదానందం, ప్రధాన కార్యదర్శి తంగళ పల్లి వెంకటి, కార్యదర్శులు నాగరాజుగౌడ్, విష్ణు, న్యాయవాదులు ఉమాశంకర్, మో హన్‌కుమార్, వసంతం, నాగుల సత్యనారా యణ, గోవిందు, భాస్కర్, కోడం సత్యనా రాయణ, సురేశ్, ధర్మేందర్, రమాకాంత్ రావు, లక్ష్మణ్, రవీందర్‌రావు, అంజయ్య, తదితరులు ఉన్నారు.

ఎస్సారార్ నుంచి డీ-3 కాలువకు నీటి విడుదల

- రైతుల రాస్తారోకోతో దిగివచ్చిన సర్కారు

వంతడుపుల శివారులోని కెనాల్ బ్రిడ్జి వద్ద ఉదయం ధర్నా చేస్తున్న రైతులు

ఇల్లంతకుంట, ఆగస్టు12: కందికట్కూర్ గ్రామ శివారులో గల రాజరాజేశ్వర (మధ్య మానేరు) ప్రాజెక్టు కుడి కాలువ డీ-3 నుం చి నీటిని విడుదల చేయాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం రాస్తారోకో చేయడంతో అధికా రులు దిగివచ్చారు. సాయంత్రం కాలువకు నీటిని విడుదల చేశారు. అంతకుముందు వంతడుపుల శివారులో గల డీ-3 కాలువ బ్రిడ్జిపై వల్లంపట్ల, వల్లంతడుపుల, రంగ పేట, కందికట్కూర్ గ్రామాల రైతులు రెం డు గంటలపాటు రాస్తారోకో చేశారు. గతే డాది వర్షాలు కురువలేదని, ఈ ఏడాది ఇప్పటి వరకు వర్షాలు సంవృద్ధిగా కురువక సాగునీరు లేక పంట పొలాలు పూర్తి స్థాయి లో ఎవరూ వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యమానేరు జలాశయం కాళే శ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతలతో నిండుతున్న దని, దాని ద్వారా కాలువకు నీటి విడుదల చేస్తే రైతులకు భూగర్భ జలాలు పెరిగి సాగు చేసుకునే అవ కాశం ఉంటుందని తెలిపారు. ధర్నా వద్దకు ఏఈ రాగా, ఆమెకు సమ స్యను వివరించి వినతిపత్రం అందిం చారు. దీంతో స్పందించిన అధికా రులు సాయం త్రం నీటిని విడుదల చేశారు. దీంతో ఇల్లంతకుంట, గన్నే రువరం, బెజ్జంకి, చిగురుమామిడి మండలాల వరకు సాగు నీటి కష్టాలు తీరుతాయని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ధర్నాలో నాయకులు కేవీఎన్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, రమేశ్, కరుణాకర్‌రెడ్డి, రవి, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

సాగునీరు అందించకుంటే ధర్నాకు సిద్ధం

మధ్యమానేరు, అన్నపూర్ణ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు వెంటనే విడుదల చేయ కుంటే రైతుల పక్షాన ధర్నా చేస్తామని బీఆ ర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలను మధ్యమానేరు నుంచి అన్నపూర్ణ ప్రాజెక్టు ద్వారా మల్లన్నసాగర్ వరకు ఎత్తిపోస్తున్నారని, మండల రైతులకు సాగునీటిని విడుదల చేయకపోవడం బాధా కరమన్నారు. ఎమ్మెల్యే, అధికారులు వెంట నే స్పందించి రెండు ప్రాజెక్టుల ద్వారా గ్రా మాల్లోని చెరువులను నింపాలని కోరారు.

డీ3 ద్వారా విడుదల అవుతున్న గోదావరి జలాలు

నెలనెలా జీతాలొస్తున్నాయా..

బండలింగంపల్లిలో పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న కేటీఆర్

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 12: బొప్పాపూర్ లో అనిరుధ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బం డలింగంపల్లిలో పారిశుధ్య కార్మికులను చూసి కారు ఆపారు. కాసేపు వారితో మా ట్లాడారు. నెలనెలా జీతాలొస్తున్నాయా.. అని వారిని అడగ్గా ఆరు నెలల నుంచి రావ డం లేదని వారు రామన్నతో ఆవేదనగా తెలిపారు. ఒకటో తేదీనే జీతాలేస్తున్నామం టున్నారు కదా.. రావడం లేదా అని అడిగి వారితో ఫొటో దిగారు. అలాగే తాను వస్తు న్నప్పుడు చెక్‌డ్యాంలో నీళ్లు రావడం చూ సిన విషయాన్ని గ్రామస్తులతో చెప్పగా, ఇప్పటి వరకు చెక్‌డ్యాం ఎండిపోలేదని వారు చెప్పారు. సుమారు మూడు కిలోమీ టర్ల మేర నీళ్లున్నాయని, బోర్లలో కూడా నీళ్లు ఉన్నాయని గ్రామస్తులు కేటీఆర్‌తో సంతోషంగా చెప్పారు. ఇక్కడ నాయకులు బాల్‌రాజ్ నర్సాగౌడ్, తడుకల దేవరాజు, తదితరులు ఉన్నారు.

రాజన్న ఆలయంలో శ్రావణ సందడి

ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ టౌన్, ఆగస్టు 12: వేముల వాడ రాజన్న క్షేత్రానికి శ్రావణ మాస సందడి సంతరించుకున్నది. శివుడికి అత్యంత ప్రీతిక రమైన రోజు సోమవారం కావడంతో భక్తులు తరలివచ్చారు. అనుబంధ దేవాలయాలైన భీమేశ్వరాలయం, బద్ది పోచమ్మ, నగరేశ్వరా లయాలు, క్షేత్ర ప్రధాన వీధులు భక్తులతో కళకళలాడాయి. సుమారు 30 వేలమందికి పైగా భక్తులు గంటల తరబడి క్యూలో నిల బడి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు దాదాపు ₹28లక్షల ఆదాయం సమకూరిందని ఆల య అధికారులు వెల్లడించారు. ఆలయంలో స్వామివారికి అర్చకులు పూజలు నిర్వహిం చారు. ఉదయం ప్రాతఃకాల పూజల అనం తరం స్వామివారికి 11మంది రుత్విక్కులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు.

బ్రేక్ దర్శనం క్యూలైన్ల పరిశీలన

ఆలయంలో ఏర్పాటు చేసిన బ్రేక్ దర్శనం క్యూలైన్లను ఈవో వినోద్‌రెడ్డి పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలుగనిద్దని రిసెప్షన్ ఏఈవో రమేశ్‌బాబు, ప్రొటోకాల్ పర్యవేక్ష కుడు రాజన్‌బాబుకు సూచించారు.

ఘనంగా మహాలింగార్చన

రాజరాజేశ్వర స్వామివారికి ఆలయ ప్రధా న అర్చకుడు ఈశ్వరగారి సురేశ్ ఆధ్వర్యంలో అర్చకులు రాత్రి మహాలింగార్చన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. అద్దాల మండపంలో 365జ్యోతులను లింగాకారం గా పేర్చి రెండున్నర గంటలపాటు లింగా ర్చనను కనుల పండువగా చేపట్టారు.

గల్ఫ్ ఏజెంట్‌పై కేసు

చందుర్తి (రుద్రంగి),ఆగస్టు12 : అజర్ బైజాన్ దేశం పంపిస్తానని ఒకరిని మోసం చేసిన గల్ఫ్ ఏజెంట్‌పై కేసు నమోదు చేశామ ని రుద్రంగి ఎస్ఐ అశోక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం.. మానాలకు చెంది న కొలకాని రవిని అజర్ బైజన్ అనే దేశం పంపిస్తానని గల్ఫ్ ఏజెంట్ అజ్మీరా కిషన్ నమ్మించి, అతడి వద్ద నుంచి ₹2.75లక్షలు తీసుకున్నాడు. వీసా రాకపోవడంతో పలు మార్లు తన వద్ద తీసుకున్న డబ్బు ఇవ్వాలని రవి వేడుకున్నా పట్టించుకోలేదు. దీంతో మోసపోయినట్టు గ్రహించిన రవి ఠాణాలో ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. కిషన్‌పై ఇప్పటికే కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం అతడు జైలు లో ఉన్నాడని ఎస్ఐ చెప్పారు.

హామీలు అమలు చేస్తున్నాం

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి, ఆగస్టు 12: ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్నదని చొప్పదండి ఎమ్మె ల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 88మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కు లను అందజేసి, మాట్లాడారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఏవో ప్రణీత, డీసీ ఎంస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మాజీ జడ్పీ టీసీ పులి లక్ష్మీపతిగౌడు, మాజీ ఎంపీటీసీలు ఉపేందర్, శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్య క్షుడు రమణారెడ్డి, నేతలు పాల్గొన్నారు.

సీఈవోను నియమించండి

చందుర్తి, ఆగస్టు 12: చందుర్తి ప్రాథ మిక వ్యవసాయ సంఘానికి నూతన సీఈవో నియమించాలని మాజీ ఎంపీపీ, మండల రైతు సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య కోరారు. సోమవారం నిర్వ హించిన ప్రజావాణిలో తహసీల్దార్ శ్రీని వాస్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతు ల అవసరాల దృష్ట్యా తక్షణమే నూతన సీఈవోను నియమించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించండి

చందుర్తి, ఆగస్టు 12: నర్సింగాపూర్ లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ యువ నాయకుడు పెరుక గంగ రాజు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిం చిన ప్రజావాణిలో కలెక్టర్ సందీప్‌కుమా ర్ ఝాకు వినతి పత్రం సమర్పించారు. నర్సింగాపూర్‌ను రెవెన్యూ గ్రామంగా మార్చాలని, గ్రామ పంచాయతీ భవనా న్ని త్వరితగతన పూర్తి చేయించాలని, గ్రామానికి పోస్టాఫీస్ కార్యాలయాన్ని మంజూరు చేయించాలని కోరారు.

పోతుగల్‌లో 'హర్ ఘర్ తిరంగా'

ముస్తాబాద్, ఆగస్టు 12: మండలం లో బీజేపీ జాతీయ కార్యవర్గ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం పోతుగల్‌లో సుభాష్ చంద్రబోస్, మహాత్మాగాంధీ, చాక లి ఐలమ్మ, అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. మహనీయులను స్మరిసూ ప్రతి ఇంటికిపై జాతీయ జెండా ఎగురవే యాలని పిలుపునిచ్చారు.

పందాగ్రస్టుకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

బోయినపల్లి: కొదురుపాక జడ్పీ పాఠశాలలో డిజిటల్ బోధనను పరిశీలిస్తున్న కలెక్టర్

కలెక్టరేట్, ఆగస్టు 12: పందాగ్రస్టు వేడుక కోసం జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయా లని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారు లను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై అధికారు లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతాయని, జిల్లాలోని అధికారులు, సిబ్బంది, విద్యార్థులు వేడుకలకు తప్పనిస రిగా హాజరు కావాలని సూచించారు. అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్టాళ్ల ప్రదర్శన చేపట్టాలన్నారు. దేశ భక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో నృ త్య ప్రదర్శనలు చేయించాలని ఆదేశించారు. వేడుకల నిర్వహణ కోసం జూనియర్ కళా శాల మైదానాన్ని పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదే శించారు. పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేసే ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేం దుకు ప్రతిపాదనలు 14లోగా పంపాలని తెలిపారు. వేడుకలకు స్వాతంత్ర్య సమర యోధులను ఆహ్వానించాలన్నారు. వేడుక లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశిం చారు. సమావేశంలో జిల్లా అధికారులు, సం బంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

బోయినపల్లి, ఆగస్టు 12: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదివి భవిష్యత్‌లో మంచి స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సందీ ప్‌కుమార్‌ఝా ఆకాంక్షించారు. సోమవారం ఆయన కొదురుపాకలోని జడ్పీహెచ్, ప్రాథ మిక పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశా లల్లో విద్యాభోదనతోపాటు డిజిటల్ బోధన ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. తరగతి గదులు, వంట గదులను పరి శీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్ష ణతో ఉండి లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. తల్లిదండ్రుల ఆశ యాలను నేరవేర్చే విధంగా ప్రతి విద్యార్థి కష్ట పడి చదవాలని సూచించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- ప్రజావాణిలో 131 దరఖాస్తుల స్వీకరణ

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, ఆగస్టు 12: ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా వాణిలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయ క్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీక రించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. కాగా ప్రజావాణికి మొత్తం 131 దరఖా స్తులు వచ్చినట్టు చెప్పారు. ఇక్కడ కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, సూపరింటెండెంట్లు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించాలి

జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటా యించాలని వేములవాడ పట్టణ ప్రెస్ క్లబ్ కార్యదర్శి అవదూత శ్రీధర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అక్రిడిటే షన్ కమిటీ సభ్యుడు ఎండీ యూ సుఫ్ ఆధ్వ ర్యంలో జర్నలిస్టులు కలెక్టర్ సందీ ప్‌కుమార్ ఝాకు వినతిపత్రం అ